లంగర్‌హౌస్ హనుమాన్ టెంపుల్ గణేష్ ఉత్సవ్ సమితి ఆధ్వర్యంలో గణేష్ పూజలు





చందన్‌వాడిలో మాజీ కార్పొరేటర్ రాంచందర్ రాజు, ఆల పురుషోత్తరావు



షేక్‌పేట్‌లో..కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ తదితరులు



బర్తన్‌బజార్ మిలన్ మిర్చి చౌరస్తాలో..



శివ్‌బాగ్‌లో.. పట్నం సుబ్బారావు, ముల్లె రాకేష్, నవీన్, నర్సింహాగౌడ్, న్యాయవాది రాజశేఖర్

ఏకదంతా.. నీవే లోకమంతా!

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద విశేష పూజలు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



మహరాజ్ గంజ్‌లో ఏఐసీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ పూజలు



గోల్కొండ మహల్లా గంజ్‌లో శ్రీకాంత్‌చారి



పూజల్లో బీఆర్ఎస్ నాయకుడు రవికాంత్



పూజల్లో న్యాయవాది వాణిశ్రీ తదితరులు



నరహరినగర్‌లో..ఎమ్మార్పీఎస్ నేత నర్సింహా స్వామి మాదిగ



బజార్‌ఘాట్‌లోని శ్రీ రాఘవేంద్ర ఫ్రెండ్స్ కమిటీ ఆధ్వర్యంలో..



దత్తాత్రేయకాలనీలో లడ్డూను దక్కించుకున్న అరిగెల లక్ష్మణ్ రావు



నిమజ్జనానికి బయలుదేరుతున్న చిన్ని గణేషుడు



దబీర్‌పురాలో సామూహిక హారతిలో పాల్గొన్న భక్తులు



పూజల్లో మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వరరావు, రాజు, నక్క మహేందర్ గౌడ్, సత్యనారాయణ, ఠాకూర్ నరేష్



బంగారు మైసమ్మ ఆలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



గోషామహల్‌లో బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్‌ను సత్కరిస్తున్న సురేష్ ముదిరాజ్



పూజల్లో మార్కెటింగ్ నగర మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్‌కుమార్, కాంగ్రెస్ నాయకురాలు సుధా



ఇమాంపురా ఎన్‌బీఎస్‌లో.. మదిర సత్యనారాయణ



కాగజ్‌గూడ శంకర్‌జీ హనుమాన్ దేవస్థానంలో..



దుర్గానగర్‌లో..



బేగంబజార్‌లో.. కేంద్ర మాజీ మంత్రి హంసరాజ్ హైయిర్‌కు సన్మానం



నిమజ్జనోత్సవంలో భక్తులు



కనకదుర్గ బైక్ పాయింట్ వీధిలో..





అంబికానగర్‌లో..



ఎస్‌బీఆర్‌కాలనీలో..



భారత నవయుగ సమాజం ఆధ్వర్యంలో..



సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నిమజ్జనోత్సవంలో భక్తులు



పెలక్‌మాత ఆలయంలో..



పూజల్లో కాంగ్రెస్ నాయకురాలు శోభాపాండే తదితరులు



బేగంబజార్ రంగీన్ గణనాథుడికి పూజలు

గురువులను గౌరవించుకోవాలి



నృత్యగురువు చలపతి శాస్త్రిని సన్మానిస్తున్న దామోదర్ గుప్తా తదితరులు

గన్‌ఫౌండ్రీ: గురువులను గౌరవించడం మన సంస్కృతి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దామోదర్‌గుప్తా అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురువులకు కంకణధారణ మహోత్సవాన్ని అందజేశారు. అంతకుముందు చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్రహ్మణ్యం, సినీనటి దివ్యవాణి, డాక్టర్ నాగుల సత్యం గౌడ్, బీసీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌గౌడ్, నృత్య గురువు డాక్టర్ చలపతి శాస్త్రి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్



ప్రదర్శనలు నిర్వహిస్తున్న చిన్నారులు

బంజారాహిల్స్: బీవీబీపీ ఆత్మకూరి రామారావు స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో భాషా సామర్థ్యాన్ని పెంపొందించేలా చేపట్టిన కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. చిన్నారులు కవితా పఠనంతో పాటు హిందీలో తమ వాగ్ధాటిని ప్రదర్శించారు. 'అంతరిక్ష్ కే పార్ కి దునియా' అనే ఇతివృత్తంపై సాగిన ప్రదర్శన, అలాగే కబీర్‌దాస్, మీరాబాయి, జయశంకర్‌ప్రసాద్ వంటి ప్రఖ్యాత కవుల వేషాధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలి



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్

బంజారాహిల్స్: 7వ డివిజన్‌లోని పద్మశ్రీ హిల్స్ కాలనీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



గోల్కొండ: పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని మజ్లిస్ ఎమ్మెల్యేలు కౌసర్ మొహియుద్దీన్, జాఫర్ మెరాజ్ అన్నారు. ఆదివారం టోలిచౌకీ అల్‌హస్‌నత్ కాలనీ వాద్ద కార్వాన్ నియోజకవర్గానికి చెందిన మజ్లిస్ నాయకులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని మిలాద్ జులుస్‌ను ఈ నెల 19న పార్టీ అధినాయకుడు అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయించారన్నారు. స్థానిక పోలీసులకు సహకరిస్తూ వినాయక నిమజ్జనం ఊరేగింపు, మిలాద్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారు కోరారు. మజ్లిస్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మహ్మద్ ఆలీముద్దీన్ తదితరులున్నారు.

రమణీయం.. మహిక నాట్యం



గన్‌ఫౌండ్రీ: శాస్త్రీయ సంగీత నాట్య కళలు భారతదేశ సంపద అని లోక్‌సభ సభ్యురాలు డి.పురందేశ్వరి అన్నారు. రవీంద్రభారతిలో దీపాంజలి కూచిపూడి శిక్షణాలయం ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య గురువు దీపికారెడ్డి శిష్యురాలు పి.మహిక కూచిపూడి నాట్య రంగప్రవేశం కనుల పండువగా సాగింది. వివిధ అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ.. శాస్త్రీయ సంగీత కళలను వ్యాప్తి చేస్తున్న శిక్షణాలయాలను కొనియాడారు. అనంతరం నృత్యగురువు దీపికారెడ్డిని అభినందించారు. విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వర్‌రావు, సినీ నటి ఝాన్సీ, నాట్య ప్రియులు పాల్గొన్నారు.

'అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైంది'



బీజేఆర్ ప్రభుత్వ బాలిక కళాశాల ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోల్కొండ: అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. గోల్కొండ బీజేఆర్ ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవిని సన్మానించారు. ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికైన సందర్భంగా వీనస్ హైస్కూల్ ఆడిటోరియంలో ఆమెకు శాలువా కప్పి మెమోంటో అందించారు. పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బొమ్మల శ్రీకాంత్‌చారి, సలహాదారు బి.సాయిబాబాచారితో పాటు ప్రముఖ వైద్యుడు డాక్టర్ మహ్మద్ మజహరుల్లా, వీనస్ విద్యాసంస్థల చైర్మన్ మహ్మద్ హిదాయత్ అలీఖాన్ తదితరులున్నారు.

సన్మానం



మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న యుగందర్‌గౌడ్

నాంపల్లి: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాంపల్లిలోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా యుగంధర్‌గౌడ్ మాట్లాడుతూ..బీసీలకు అవకాశం ఇవ్వడం హర్షనీయమని, బీసీలకు పార్టీ పగ్గాలు అప్పజెప్పిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం, టీపీసీసీ అధ్యక్షుడికి సత్కారం



అబిడ్స్: సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను తెలంగాణ రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గజమాలతో సత్కరించారు. ఆదివారం ఆయన అనంతరం మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ కలయికతో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందన్నారు. దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్:1 స్థాయిలో ఉంటుందన్నారు.

మండపం వద్ద వంట చేస్తుండగా వ్యక్తి మృతి

రమేష్ (ఫైల్)

యాకుత్‌పురా: వినాయక మండపం వద్ద వంట చేస్తుండగా ఓ వ్యక్తి హఠాత్తుగా కిందపడి మృతిచెందాడు. ఆదివారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ సంగారెడ్డి అల్లా దుర్గంకు చెందిన మసాన రమేష్ (51) కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి సుల్తాన్‌షాహి ప్రాంతంలో ఉంటున్నాడు. రమేష్‌కు భార్య రుక్మిణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మెహదీపట్నంలోని ఓ షాపింగ్‌మాల్ వారు ఏర్పాటు చేసిన వినాయ మండపం వద్ద ఈనెల 13న వంట చేస్తుండగా హఠాత్తుగా కిందపడి పోయాడు. వెంటనే మైత్రి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి బ్రెయిన్‌డెడ్‌తో మృతిచెందినట్లు తెలిపారు. ఇటీవల తన కుతూరు వివాహం నిశ్చయమై ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం కందికల్ గేట్ హిందూ శ్మశాన వాటికలో రమేష్ అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రజాపాలన దినోత్సవానికి పబ్లిక్ గార్డెన్స్ ముస్తాబు

నాంపల్లి: ప్రజా పాలన దినోత్సవానికి పబ్లిక్ గార్డెన్ ముస్తాబవుతోంది. గడచిన రెండు రోజులుగా ఇక్కడ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 17న జరిగే వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. పబ్లిక్ గార్డెన్స్‌లోని ప్రధాన గార్డెన్‌లో రెండు వేల మంది కూర్చునే ప్రాంగణంతో పాటు ప్రముఖులు, ఆహ్వానితులు హాజరయ్యే ప్రధాన వేదికను తీర్చిదిద్దుతున్నారు. ఏర్పాట్లను ఆయా శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.